## :: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో :: (27.02.2021)

**01.** పల్లవి :

కలశాపురముకాడ గంధపు మాకుల నీడ !
అలరేవు మేలు మేలు హనుమంతరాయ !! !! కలశా !!

**02.** చరణం :

సంజీవి కొండదెచ్చి సౌమిత్రి బ్రతికించితి !
భంజించితి వసురుల బలువిడిని !
కంజాప్తకుల రాఘవుని మెప్పించితివి !
అంజనీతనయ ఓ హనుమంతరాయ !! !! కలశా !!

**03.** చరణం :

లంక సాధించితివి నీలావులెల్లాఁ జూపితివి !
కొంకక రాముని సీతఁ గూర్చితివి !
లంకెల సుగ్రీవునికి లలిఁ ప్రధాని వైతివి !
అంకెలెల్ల నీకు చెల్లె హనుమంతరాయ !! !! కలశా !!

**04.** చరణం :

దిక్కులు గెలిచితివి ధీరతఁ బూజ గొంటివి !
మిక్కిలి ప్రతాపాన మెరసితివి !
ఇక్కువతో శ్రీ వేంకటేశ్వరు బంట వైతివి !
అక్కజపు మహిమల హనుమంతరాయ !! !! కలశా !!

\- - -